## ఏపిజిబి బిజినెస్ కరస్పాండెంట్ సర్వీస్ ఐడిని రద్దు చేయాలి



**ఆస్పరి, మార్చి 26, ప్రభాతవార్త :** మండల పరిధిలోని ముత్తుకూరు గ్రామంలో ఏపిజిబి గ్రామీణ బ్యాంకు కస్టమర్ సర్వీస్ సెంటర్ ముసుగులో అవినీతి అక్రమాలకు పాల్పడుతున్న బిసి పాయింట్ కరస్పాండెంట్ శివశంకర్‌రెడ్డిపై చర్యలు తీసుకుని సర్వీసు ఐడిని రద్దు చేయాలని ఏపి రైతు సంఘం జిల్లా అధ్యక్షులు నాగేంద్రయ్య, సిపిఐ పట్టణ కార్యదర్శి కృష్ణమూర్తి,ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి రమేష్‌లు డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకు దగ్గర ఏపిజిబి బ్యాంకు ఖాతాదారులతో కలిసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో బ్యాంకులు లేని చోట మరియు అండర్ బ్యాంక్డ్ ఏరియాల్లోని కస్టమర్లకు ఆర్థిక మరియు బా ్యంకింగ్ సేవలను విస్తరించేందుకు ఆయా బ్యాంకులు గ్రామాల్లో బిసి పాయింట్లను నెలకొల్పడం జరిగిందన్నారు. అయితే ముత్తుకూరు గ్రామంలో బిజినెస్ కరస్పాండెంట్‌గా పని చేస్తున్న శివశంకర్‌రెడ్డి బ్యాంకు కస్టమర్ల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని మాయమాటలు చెప్పి వారి బా ్యంకు ఖాతాల్లో ఉన్న సొమ్మును దోచుకుని అవినీతి అక్రమాలకు పాల్పడుతూ బ్యాంకులకు చెడ్డపేరు తీసుకొస్తున్నారని ఆరోపించారు. ముత్తుకూరు గ్రామానికి చెందిన ఉప్పర చంద్ర తన అవసరం నిమిత్తం బిసి పాయింట్‌కి వెళ్లి తన బ్యాంకు ఖాతా నుండి రూ.3వేలు డ్రా చేయమని అడుగగా రెండుసార్లు తన ఫింగర్ ప్రింట్‌ను పెట్టి రూ.6వేలు డ్రా చేసుకుని రూ.3వేలు మాత్రమే ఇవ్వడం జరిగిందన్నారు. గ్రామంలో చదువురాని అమాయకులను ఆసరాగా చేసుకుని ఇలాంటి అవినీతి అక్రమాలు కోకొల్లలకు పాల్పడ్డారని విమర్శించారు. ముత్తుకూరు గ్రామంలో ఉన్న ఏపిజిబి బ్యాంకు ఖాతాదారుల క్రెడిట్,డిపాజిట్ వివరాలు సేకరించి బ్యాంకు బిసి పాయింట్ కరస్పాండెంట్ శివశంకర్‌రెడ్డి చేతిలో మోసపోయిన వారికి నగదు చెల్లించి న్యాయం చేయాలని లేనిపక్షంలో పెద్దఎత్తున ఖాతాదారులను,రైతులు,యువతను సమీకరించి ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. అనంతరం బ్యాంకు మేనేజర్,సిఐ హనుమంతప్పలకు వేరువేరుగా వినతిపత్రాలను అందచేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ,ఏఐవైఎఫ్ నాయకులు హనుమంతప్ప, చంద్ర,రాఘవేంద్ర,బ్రహ్మయ్య,ఉరుకుందప్ప,శివ తదితరులు పాల్గొన్నారు.

## శనగల బసవన్న స్వామివారికి విశేష పూజలు

**శ్రీశైలంప్రాజెక్టు,మార్చి26,ప్రభాతవార్త :** లోక కల్యాణం కొసం దేవస్థానం మంగళవారంనాడు ఆలయ ప్రాంగణంలోని నందీశ్వరస్వామికి(శనగల బసవన్న స్వామివారికి)విశేషార్చనలను నిర్వహించడం జరిగింది.ప్రతి మంగళవారం మరియు త్రయోదశి రోజున దేవస్థానసేవగా(సర్కారిసేవగా)ఈ కైంకర్యం జరిపించబడింది.ప్రదోశకాలంలో అనగా సాయంసంధ్యాసమయంలో ఈ విశేషపూజలు నిర్వహించడం జరిగింది.ఈ విశేషార్చనలో ముందుగా లోకక్షేమాన్ని కాంక్షిస్తూ దేశం శాంతిసౌబాగ్యాలతో విలసిల్లాలని ప్రకృతి వైపరిత్యాలు సంభవించకుండా సకాలంలో తగినంత వర్షాలు కురిసి,పంటలు బాగా పండాలని,పాడి సమృద్ధిగా ఉండాలని అన్ని సామాజికవర్గాల ప్రజలు సుఖశాంతులతో ఉండాలంటూ అర్చకస్వాములు,వేదపండింతులు సంకల్పాన్ని చెప్పడం జరిగింది.అనంతరం కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకు మహాగణపతి పూజను జరిపించబడింది.ఆ తరువాత నందీశ్వరస్వామికి శాస్త్రోక్తంగా పంచామృతాలతోనూ మరియు మల్లికగుండంలోని శుద్ధజలంతో అభిషేకం నిర్వహించారు.తరువాత నందీశ్వరస్వామికి అన్నాభిషేకం నిర్వహించడం జరిగింది.తరువాత నానబెట్టిన శనగలను నందీశ్వరస్వామికి సమర్పించడం జరిగింది.చివరగా స్వామికి నివేదన సమర్పించబడింది.


## ఎన్నికలు ప్రశాంతంగా జరుపుకోవాలి

**– రూ.50 వేలకు మించి నగదు తీసుకెళ్ళరాదు – ఎస్ఐ మల్లిఖార్జున**



**బండిఆత్మకూరు, మార్చి 26, ప్రభాతవార్త:** రానున్న సార్వత్రి ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించుకోవాలని బండిఆత్మకూరు ఎస్ఐ మల్లికార్జున అన్నారు. మంగళవారం మండలంలోని బి కోడూరు, వెంగల్‌రెడ్డి పేట, కడమలకాల్వ, ఈర్నపాడు, సోమయాజులపల్లె, లింగాపురం, రామాపురం, సంతజూటూరు, జిసి పాలెం, నెమ్మళ్లకుంట, పరమటూరు గ్రామాల్లో కేంద్ర సాయుధ బలగాలతో కవాతు నిర్వహించారు. ఈసందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ రాబోయే ఎన్నికల దృష్ట్యా ప్రజలకు భరోసా కల్పించేందుకు కవాతు చేపట్టామని ఓటర్లు తమ ఓటు హక్కును స్వేచ్ఛా వినియోగించుకోవాలని చెప్పారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున రూ.50 వేలకు మించి నగదు తీసుకెళ్లరాదని సంబంధిత పత్రాలు వెంట తీసుకెళ్లాలని చెప్పారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు డిఎస్పీ రవీంధ్రారెడ్డి, సిఐ శివకుమార్‌రెడ్డి సూచనల మేరకు గ్రామాల్లో కవాతు నిర్వహించినట్లు తెలిపారు. గ్రామాల్లో ఉన్న ప్రధాన కూడలి వద్ద గ్రామ ప్రజలతో సమావేశం ఏర్పాటు చేసి గ్రామాల్లోఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎన్నికలు నిర్వహించుకోవాలని తెలిపారు. గ్రామాల్లో ఉన్న రౌడీలకు, సస్పెక్ట్‌లకు కౌన్సిలింగ్ ఇచ్చారు. ఈయన వెంట పోలీస్‌సిబ్బంది, సాయుధ బలగాలున్నాయి.

## శ్రీ బయలు వీరభద్రస్వామికి ప్రదోషకాల అభిషేకం



**శ్రీశైలంప్రాజెక్టు,మార్చి26,ప్రభాతవార్త :** శ్రీగిరిక్షేత్రంలో లోక కలా ్యణం కోసం దేవస్థానం మంగళవారం నాడు సాయంకాలం శ్రీశైలక్షేత్ర పాలకుడైన శ్రీబయలు వీరభద్రస్వామివారికి విశేషపూజలను జరిపించడం జరిగింది.ప్రతి మంగళవారం మరియు అమావాస్యరోజులలో బయలువీరభద్రస్వామివారికి ఈ విశేష అభిషేకం,అర్చనలను నిర్వహించడం జరిగింది.ముఖ్యంగా ఆగమసంప్రదాయాయంలో క్షేత్రపాలక పూజకు చాల విశేషస్థానం ఉంది.క్షేత్రపాలకుడు పూజలు చేయడం వలన ఆ క్షేత్రంలో ఉన్నటువంటి భక్తులు ఎటువంటి భయబాధలు లేకుండా సుఖసంతోషాలతో ఉంటారు.ఈ స్వామిపూజతో సకలగ్రహ అరిష్టదోశాలు,దుష్టగ్రహపీడలు తొలగిపోతాయి.అదేవిధంగా సంతానం,ఐశ్వర్యం మొదలైన అనేక శుభఫలితాలు చేకూరుతాయి.ఈ పూజాదికాలలో పంచామృతాలతోనూ,బిల్వోదకం,గంధోధకం, పుష్పోదకం,శుద్ధజలాలతో స్వామివారికి అభిషేకం నిర్వహించడం జరిగింది.

## కైప తేదేపా నాయకుల దాతృత్వం

**– బాధిత రైతు తెలుగు మధుకు రూ.1.05లక్షల ఆర్థిక సహాయం**
**– మోటర్ సైకిల్ కాలిపోయిన కూలీకి రూ.23వేలు ఆర్థిక సహాయం**



– తమ మానవత్వాన్ని చాటుకుని అందిరికి ఆదర్శంగా నిలిచిన కైప తేదేపా నాయకులు

**బనగానపల్లెరూరల్,మార్చి26,ప్రభాతవార్త:** ఇటీవలే బనగానపల్లె మండలంలోని కైప గ్రామ శివార్లలో జరిగిన అగ్నిప్రమాదంలో జొన్నసొప్ప వాములు పూర్తిగా దగ్ధమై తీవ్రంగా నష్టపోయిన కైప గ్రామానికి చెందిన బాధిత రైతు తెలుగు మధుకు అదే గ్రామానికి చెందిన తేదేపా నాయకులు తమ వంతుగా ఆర్థిక సహాయం అందించి తమ దాతృత్వ స్వభావాన్ని చాటుకున్నారు.ఈ మేరకు ఈనెల 13వ తేదిన కైప గ్రామంలో జరిగిన అగ్నిప్రమాదానికి అదే గ్రామానికి చెందిన రైతు తెలుగు మధుకు సంబంధించిన గడ్డివాములు పూర్తిగా దగ్ధమై దాదాపు రూ.15లక్షల నష్టం వాటిల్లింది.అలాగే ఈ అగ్నిప్రమాదంలో సుబ్బరాయుడు అనే రైతు కూలీకి చెందిన మోటర్ సైకిల్ కూడా పూర్తిగా కాలిపోయింది.కావునా బాధిత రైతు,రైతు కూలీకి కొంత మేరకైనా ఊరట కల్పించాలనే సదుద్దేశ్యంతోనే తేదేపా యువనాయకులు మొదుళ్ల రఘునాథరెడ్డి ఆధ్వర్యంలో గ్రామ నాయకులందరు స్వచ్ఛందంగా చందాలువేసుకుని బాధిత రైతు తెలుగు మధుకు రూ.1.05లక్షలు,మోటర్ సైకిల్ కాలిపోయిన రైతు కూలీ సుబ్బరాయుడుకు రూ.23వేలు మొత్తం రూ.1.28లక్షల ఆర్థిక సహాయం అందించి వారి ఉదారతను చాటుకున్నారు.ఈ మేరకు బాధిత రైతు,రైతు కూలీ మాట్లాడుతూ మా పై దయ ఉంచి ఈ సహాయం అందించిన తేదేపా నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## ముస్లింసోదరులకు ఎస్సై ఇఫ్తార్ విందు ఏర్పాటు



**వెల్దుర్తి,మార్చి26,ప్రభాతవార్త :** వెల్దుర్తి పట్టణంలోని ముస్లిం సోదరులకు మంగళవారం రాత్రి జామీయామస్‌జిద్‌లో ఎస్సై చంద్రశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందును ఏర్పాటుచేశారు.రంజాన్ పవిత్రమాసంను పురస్కరించుకొని ఇఫ్తార్ ప్రార్థనల అనంతరం వెల్దుర్తి సర్కిల్ సిఐ సురేష్‌కుమార్‌రెడ్డి, ఎస్సై,పోలీస్ సిబ్బందితో కలిసి మస్‌జిద్‌లోకి వచ్చి ముస్లిం సోదరులను మర్యాదపూర్వకంగా కలిశారు.ఉపవాసదీక్షలు పూనిన ముస్లిం సోదరులకు సిఐ,ఎస్సైలు స్వయంగా ఆహారాన్ని వడ్డించారు.ఈ సందర్భంగా మండల ముస్లిం మైనారిటీ కన్వీనర్ జి.యస్.ఆరిఫ్‌తో పాటు పలువురు ముస్లిం సోదరులు,గురువులతో కలిసి సిఐ,ఎస్సైలను శాలువ,పూలమాలతో సత్కరించారు.ముస్లిం సోదరులు పవిత్ర రంజాన్ మాసంలో ఉండే ఉపవాసదీక్షలతో మంచి చెడుల గురించి మానవుని దైనందిన జీవితంలో ఎలా మసలుకోవాలో గురువులు అనునిత్యం ప్రార్థనలో ఉపదేశించడం మంచి తరుణమని సిఐ అన్నారు.పరమతసహనం కలిగి ఉండి కులమతాలకు అతీతంగా నేడు మనమంతా కలిసి మెలిసి వేడుకలు జరుపుకుంటున్నామన్నారు.అందరు ఇలాగే సోదరభావంతో ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో గురువులు, ముస్లిం పెద్దలు,యువకులు,ఇంటెలిజెన్స్ సూర్యప్రకాష్,ఎస్‌బి హెచ్‌సి ఖాజాహుస్సేన్,హెడ్‌కానిస్టేబుల్స్,పోలీస్‌సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## వాలంటీర్ సస్పెండ్ -ఎంపీడిఓ

**ఆవుకు, మార్చి 26, ప్రభాతవార్త:** ఆవుకు మండలంలోని మెట్టుపల్లె గ్రామానికి చెందిన నరేష్ వాలంటీర్‌ను సస్పెండ్ చేస్తు ఆవుకు ఎంపీడిఓ అన్నారెడ్డి మాల్‌రెడ్డి మంగళవారం ఉత్తర్వులు జారీచేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న సందర్భంగా సస్పెండ్ చేసు ్తన్నట్లు ఆయన తెలిపారు. అలాగే మండలంలోని ప్రభుత్వ ఉద్యోగులు కానీ, గ్రామ వాలంటీర్లు ఎన్నికల కార్యక్రమాలో ్ల ప్రత్యక్షంగా కానీ, పరోక్షంగా కానీ పాల్గొనరాదని ఆయన తెలిపారు. ఎన్నికల నియమావళిని అనుసరించకపోతే విధుల నుండి వెంటనే తొలగించబడతారని ఆయన తెలిపారు.

## ప్రభుత్వాసుపత్రిలో త్వరలో పేపర్ లెస్ ప్రక్రియ ద్వారా డిజిటలైజేషన్



**కర్నూలు అర్బన్, మార్చి 26, ప్రభాతవార్త:** కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో వివిధ విభాగాల హెచ్ఓడిలతో ఆరోగ్యశ్రీ మరియు ఈ హాస్పటల్‌లపై సమీక్ష సమావేశం నిర్వహించినట్లు అడిషనల్ డిఎంఈ మరియు సూపరింటెండెంట్ డా.వి.వెంకటరంగారెడ్డి తెలిపారు. అయా విభాగాల్లో మంత్లీ టార్గెట్లు పెంచుతున్నట్లు సూపరింటెండెంట్ తెలిపారు. త్వరలో పేపర్‌లెస్ ప్రక్రియ ద్వారా డిజిటలైజేషన్ యుహెచ్‌ఐడి ద్వారా పేషెంట్లకు సంబంధించిన అన్‌లైన్ ప్రాసెస్ జరుగుతుంది అనంతరం దానికి సంబంధించిన ప్రక్రియ ఇప్పటి నుంచి ప్రిపేర్ అయి ఉండాలని డిఎంఈ హెచ్ఓడిలకు తెలియజేశారు. పేషెంట్‌కు సంబంధించి యుహెచ్ ఐడి 11 అంకెల నెంబర్ కేసీట్ మరియు ఇన్వెస్టిగేషన్‌లను ప్రాపర్‌మెయింటెన్ చేయాలని సంబంధిత హెచ్ఓడిలను అదేశించారు. అన్నివిభాగాలలో పేషెంట్స్‌కు మరియు డిపార్టుమెంట్‌కు సంబంధించిన డిజిటల్స్ మరియు సర్జరీ, అన్‌బెడ్ డిటైయిల్స్ ప్రతిఒక్కటి ప్రతిరోజు పేషెంట్‌కు సంబంధించి ప్రాపర్ డిటెయిల్స్ ఎక్సెల్ షిట్‌లో డేటా ని ప్రతిరోజు అప్లోడ్ చేసుకోవాలని హెచ్ఓడిలకు తెలిపారు. ఈకార్యక్రమంలో కెఎంసి వైస్ ప్రిన్సిపాల్ హరిచరణ్, డిప్యూటి సిఎస్‌ఆర్‌ఎంఓ హేమనలిని, ఆర్‌ఎంఓ డా.వెంకటరమణ, హెచ్ఓడిస్ డా.శ్రీనివాసులు, డా.రాజశేఖర్, డా.రాధరాణి, హాస్పటల్ అడ్మినిస్ట్రేటర్స్ శివబాల నగాంజన్ తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి నుంచి వైసీపీలోకి పరంపర



**నంద్యాల క్రైం, మార్చి 26, ప్రభాతవార్త:** రోజు రోజుకు టిడిపికి చెందిన అభిమానులు, కార్యకర్తలు వైసీపీ పార్టీలోకి బాట పట్టారు. టిడిపి పాలకుల పాలనలో అభివృద్ధి అమడదూరం సాగలేదని అందోళనతో వైసీపీ పార్టీలోకి వరుస కట్టుకున్నారు. మంగళవారం 12వ వార్డుకు చెందిన మున్సిపల్ కో-అప్సన్ సభ్యులు సలాముల్లా ఆ వార్డు ఇంచార్జీ గోపాల్‌రెడ్డి అధ్వర్యంలో మాజీ మంత్రి శిల్పామోహన్‌రెడ్డి సమక్షంలో వైసీపీలో చేరారు. ఈకార్యక్రమం పొద్దుపోయాక జరిగింది. ఈసందర్భంగా మాజీ మంత్రి శిల్పామోహన్‌రెడ్డి మాట్లాడుతూ టిడిపికి చెందిన అభిమానులు, కార్యకర్తలు వైసీపీలోకి వలసల పరంపర సాగడం సంతోషాన్ని ఇచ్చిందన్నారు. భవిష్యత్తులో వైసీపీ బలోపేతానికి అందరు కృషిచేయాలని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ ఫలాలు పేద ప్రజానికానికి ఎంతో ఉపయోగపడ్డాయన్నారు. ప్రజలసంక్షేమానికి అనునిత ్యం కట్టుబాటు ప్రయాణం సాగించారని తెలిపారు. ఈకార్యక్రమంలో పార్టీలో చేరినవారు ఖాజా వుశేన్, షబ్బీర్, సురేష్, మాబాష, అమీర్, బాలాజీ, అబ్దుల్, ఇమ్రాన్, కరీమ్, జబీల్‌బాష, రియాజ్ శ్రీనివాసులు పాల్గొన్నారు.

## వచ్చేది తెలుగుదేశం పార్టీ ప్రభుత్వమే - బీసీ ఇందిరమ్మ



**కొలిమిగుండ్ల,మార్చి26,ప్రభాతవార్త:**

రాష్ట్రంలో వచ్చే ఎన్నికల్లో విజయం సాధించి తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తుందని బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి సతీమణి బీసీ ఇందిరమ్మ పేర్కొన్నారు.మంగళవారం కొలిమిగుండ్ల మండలంలోని తిమ్మనాయునిపేట గ్రామంలో ఆమె పర్యటించారు.ఈ సందర్భంగా గ్రామానికి చెందిన టీడీపీ నాయకులు దాసరి గోపాల్ ఆధ్వర్యంలో బాలు,వెంకటేశ్వర్లు,సర్పంచ్ చంద్రకళ,సుబ్బరాయుడు తదితరులు ఆమెకు ఘనస్వాగతం పలికారు.అనంతరం గ్రామంలోని ప్రసిద్ధ కుంటెమ్మ దేవత ఆలయంలో జరుగుతున్న సంప్రోక్షణ కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు.ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం తేదేపా కార్యకర్తలతో కలిసి మాట్లాడారు.వచ్చే ఎన్నికల్లో టీడీపీ నాయకులు,కార్యకర్తలు కలిసికట్టుగా పనిచేసి తిమ్మనాయునిపేట గ్రామంలో తెలుగుదేశం పార్టీకి మెజార్టీ వచ్చే విధంగా పనిచేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నేత ఐ.వి.పక్కీరారెడ్డి,మండల టీడీపీ అధ్యక్షులు మూలే రామేశ్వరరెడ్డి,టీడీపీ రాష్ట్ర కార్యదర్శి నంద్యాల రామేశ్వరరెడ్డి,టీడీపీ నియోజవకర్గ సమన్వయ కర్త వి.ఆర్.లక్ష్మిరెడ్డి,అంబటి జయలక్ష్మిరెడ్డి,ప్రకాష్‌రెడ్డి,కోటపాడు శివరామిరెడ్డి,తిమ్మనాయుని పేట గ్రామానికి చెందిన పలువురు టీడీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## మత విభేదాలు వద్దు..శాంతియుతం ముద్దు..



**మద్దికెర,మార్చి 26,ప్రభాతవార్త :** మండల కేంద్రమైన మద్దికెరలో ఎస్‌సి కాలనీ నందు ఒక వ్యక్తి షెడ్డు నిర్మాణం కోసం పంచాయతీ ద్వారా అనుమతి తీసుకుని అక్కడ మత కలహాలు సృష్టించడానికి ప్రయత్నిస్తున్నారని విశ్వహిందూ పరిషత్ మండల అధ్యక్షుడు భూషణ్ అన్నారు. ఈ సందర్భంగా మంగళవారం ఆయన మాట్లాడుతూ మత విభేదాలు వద్దు..శాంతియుతమే ముద్దు..అని ఒకే కాలనీవాసులు అన్నదమ్ముల వలె కలసిమెలసి మెలగాలి తప్ప మతాలను అడ్డుపెట్టుకుని విభేదాలు సృష్టించవద్దన్నారు. గతంలో షెడ్డు నిర్మాణం కోసం పంచాయతీ ద్వారా అనుమతి తీసుకుని క్రిస్టియన్‌కు సంబంధించిన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారన్నారు. ఆ ప్రాంతంలో అందరూ హిందూ కుటుంబ సభ్యులు అత్యధికంగా ఉన్న స్థలాన్ని ఎంచుకుని మత మార్పిడి చేసేందుకు ప్రయత్నాలు కొనసాగిస్తున్నారన్నారు. కావున పంచాయతీ అధికారులు జోక్యం చేసుకుని మా సమస్యను పరిష్కరించాలని కాలనీవాసులు కోరారు.

## ఇఫ్తార్ విందులో పాల్గొన్న యువనేత ఓబుళరెడ్డి



**బనగానపల్లె,మార్చి26,ప్రభాతవార్త:** బనగానపల్లె పట్టణంలోని కొండపేట చార్‌దామ్ మసీదులో పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా ఇఫ్తార్ విందు నిర్వహించారు.ఇఫ్తార్ విందులో బనగానపల్లె నియోజకవర్గ వైసీపీ యువనేత కాటసాని ఓబుళరెడ్డి పాల్గొన్నారు.యువనేత కాటసాని ఓబుళరెడ్డి పేషీమామ్,మౌజన్‌లకు శాలువ,పూలమాలలతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో షేక్ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ అబ్దుల్ ఖైర్,ఎంపిటిసి తాహేద్,ఫ్రూట్ మర్చంట్ ఖలీల్,ఫ్రూట్ మర్చంట్ ఆరిఫ్,సునార్ ఇగ్బాల్,చిరుబుడ్డీ సాధక్,ఇలాహీ హోటల్ యూసుఫ్,కమిటీ సభ్యులు నవీణ్,సన్నీ,చాంద్‌బాషా,ఫయాజ్ తదితరులు పాల్గొన్నారు.

## వాహనాల తనిఖీ



**చాగలమర్రి,మార్చి26,ప్రభాతవార్త:** సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా 40వ జాతీయ రహదారి పై టోల్‌ప్లాజా వద్ద ఏర్పాటు చేసిన చెక్‌పోస్టు వద్ద చాగలమ ర్రి ఎస్ఐ రమణయ్య,శిరువెళ్ల ఎస్ఐ సురేష్ నాయుడుల ఆధ్వర ్యంలో మంగళవారం ముమ్మరంగా వాహనాల తనిఖీ చేపట్టారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అక్రమంగా రవాణా చేస్తున్న మద్యం,నగదు పై ప్రత్యేక నిఘా ఉంచామన్నారు.బిల్లులు లేకుండా విలువైన వస్తువులు తరలించరాదని తెలిపారు.అలా తరలించినయెడల తప్పనిసరిగా వాటి బిల్లులు,ఆధారాలు ఉంటే పరిశీలించి నిబంధనల మేరకు పట్టుబడిన వాటిని అందించడం జరుగుతుందన్నారు.చెక్‌పోస్టు వద్ద రాత్రింబవళ్లు వాహనాల తనిఖీ నిర్వహించడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల అధికారులకు శిక్షణ కార్యక్రమం



**బనగానపల్లె,మార్చి26,ప్రభాతవార్త:** బనగానపల్లె పట్టణంలోని ఎంపిడివో సమావేశ భవనం నందు మంగళవారం వివిధ స్థాయిల ఎన్నికల అధికారులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.నియోజకవర్గస్థాయి,మండలస్థాయి,సెక్టార్ ఆఫీసర్లు,అకౌంటింగ్ బృందం,తహసీల్దార్లు,డిప్యూటీ తహసీల్దార్లు, పోలీస్‌శాఖ అధికారులు తదితర అధికారుల బృందానికి ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఎస్.వి.ఎస్.కామేశ్వరరావు ఆధ్వర్యంలో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమం మంగళవారం మధ్యాహ్నం 2 గంటల నుంచి కొనసాగింది.ఎన్నికల నియమావళి అవలంభించాల్సిన విధులను వారి వారి స్థాయి అధికారాలను రిటర్నింగ్ ఆఫీసర్ కామేశ్వరరావు వివరించారు.

## గర్భిణీలకు,బాలింతలకు పౌష్టికాహారం తప్పనిసరి

**నందికొట్కూర్,మార్చి26,ప్రభాతవార్త :** గర్భిణీలకు,బాలింతలకు పౌష్టికాహారం తప్పని సరిఅని దానిపై అవగాహన కలిగిఉండాలని సీడీపీఓ కోటేశ్వరి తెలిపారు.మంగళవార ం పట్టణంలోని 24వ అంగన్వాడి కేంద్రంలో పౌష్టికాహారంపై అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా సీడీపీఓ మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారం గర్భిణీలు,బాలింతలు తప్పని సరిగా వాడాలని దాని వలన కలిగే ఉపయోగాలను అమె వివరించారు.చిరుధాన్యాలు,రాగులు,జొన్నలు,సద్దలు,కూరగాయలు, అకుకూరలు,పండ్లు వాడడం వలన రక్తహీనతను నివారించవచ్చునని కావున ప్రభుత్వం అంగన్వాడి కేంద్రాల ద్వారా అందిస్తున్న పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకొవాలని అమె తెలిపారు.ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ లు అశీర్వాదమ్మ,అనురాధ,అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

## మద్యానికి బానిసై జీవితం పై విరక్తితో వ్యక్తి ఆత్మహత్య

**కొలిమిగుండ్ల,మార్చి26,ప్రభాతవార్త:** గత కొంత కాలంగా మద్యానికి బానిసై జీవితం పై విరక్తి చెంది ఉరివేసుకుని వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న అత్యంత విషాదకర సంఘటన కొలిమిగుండ్ల మండలంలోని తిమ్మనాయునిపేట గ్రామంలో చోటు చేసుకుంది.సీఐ గోపినాథ్‌రెడ్డి తెలిపిన వివరాల మేరకు గ్రామానికి చెందిన బోయ చిన్న మద్దిలేటి(51) గత కొంత కాలంగా మద్యానికి బానిసయ్యాడు.ఈ నేపథ ంలో ఎటువంటి పనిచేయలేక మానసికంగా తీవ్ర మనస్థాపానికి గురైన చిన్న మద్దిలేటి ఇంట్లో ఎవరులేని సమయంలో ఫా ్యన్‌కు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు సీఐ తెలిపారు.చిన్న మద్దిలేటి కుమారుడు బోయ మధు ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు.



